ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :217 ఆదివారం మే 30 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## ఆపరేషన్ సిందూర్‌కు రక్షణ మంత్రి ప్రశంసలు




న్యూఢిల్లీ, 29 మే (మనప్రజాప్రతినిధి): ఆపరేషన్ సిందూర్ భారత సైనిక చరిత్రలో అపూర్వ విజయంగా నిలిచిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ కేవలం నాలుగు రోజుల్లోనే పాకిస్థాన్‌ను కాల్పుల విరమణ కోరే పరిస్థితికి తీసుకువచ్చిందని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు భారత్ ఎదుర్కొన్న ఇతర యుద్ధాలతో పోలిస్తే ఆపరేషన్ సిందూర్ పూర్తిగా భిన్నమైనదిగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ప్రత్యేక స్మారక ప్రచురణను విడుదల చేసిన సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకం కేవలం చారిత్రక సంఘటనల సమాహారం మాత్రమే కాదని, యుద్ధంలో పాల్గొన్న భారత సైనికుల వ్యక్తిగత అనుభవాలను కూడా ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఆధునిక యుద్ధంలో నాయకత్వం, ధైర్యం, ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం ఎంత కీలకమో ఈ ప్రచురణ ద్వారా తెలుస్తుందని చెప్పారు.ఆపరేషన్ విజయవంతం కావడంలో భారత సైనికులు చూపిన అంకితభావం, త్యాగం, పట్టుదల ఈ పుస్తకంలో ప్రతిబింబించాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. యుద్ధరంగంలో సైనికులు ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. దేశ భద్రత కోసం సైన్యం చేస్తున్న త్యాగాలను ప్రజలు అర్థం చేసుకోవడానికి ఈ ప్రచురణ ఉపయోగపడుతుందని వివరించారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సైనికులు చెల్లిస్తున్న మూల్యం ఎంతో గొప్పదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వారి సేవలు, త్యాగాలకు గౌరవం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. దేశ రక్షణ కోసం సైన్యం చేస్తున్న కృషిని గుర్తించి, ప్రజలు కూడా బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన ప్రతి సైనికుడికి ఈ ప్రచురణ ఒక నివాళిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. యుద్ధ విజయాల వెనుక ఉన్న మానవీయ కోణాన్ని ప్రజలకు చేరవేసే ప్రయత్నంగా ఈ పుస్తకాన్ని అభివర్ణించారు. భారత సైనికుల అచంచల దేశభక్తి, సేవా తత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ భద్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో భారత సాయుధ దళాలు పోషిస్తున్న పాత్రను గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ విజయగాథను మరింత మందికి చేరవేయాల్సిన అవసరం ఉందని రక్షణ మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రచురణ ద్వారా దేశ ప్రజలు సైనికుల సేవలను మరింత దగ్గరగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

## ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన ఏ ఓ కవిత, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 30:మాసాయిపేట పట్టణ కేంద్రం లో గల అగ్రోస్ ఫర్టిలైజర్ షాప్ ను, ఎస్ ఐ చైతన్య కుమార్ తో కలిసి తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి కవిత, అనంతరం షాపులో ఉన్న స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ కాపీ లు,బిల్లు బుక్ లు,విత్తననిల్వ లు ,ఎరువుల నిల్వలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎరువుల,విత్తన విక్రయాల్లో డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రైతులకు రసీదు తప్పని సరిగా ఇవ్వాలని, బిల్లు పైన రైతు సంతకాలు తీసుకోవాలని, స్టాక్ బోర్డు,ధరల పట్టిక తప్పని సరిగా ప్రతి రోజూ రాయాలని సూచించారు.



## అమ్మకు అక్షరమాల...

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 30:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా వారోత్సవాలు సందర్భంగా శనివారం మండల సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మకు అక్షరమాల(ఉల్లాస్) కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయోజనులైన ప్రతి మహిళ, చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి మహిళ కనీసం వారి కుటుంబ సభ్యుల పేర్లు రాయడం,చదవడం, ఆర్టీసీ బస్సు బోర్డులు చదవడం , చిన్న చిన్న పదాలు చదవడం రాయడం చాలా అవసరం అని,వారి కోసం ప్రభుత్వం వాలంటీర్లను నియమించి, చదువు నేర్పించడం జరుగుతుందని , ప్రతి మహిళ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ , ఎంఈఓ నీరజ , ఏపిఎం దుర్గాప్రసాద్, సీసీలు శంకర్, స్వామి, రామస్వామి, అంజ్యానాయక్, శ్వేత, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మంమద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి ఖమ్మం న్యాయస్థానం జైలు శిక్ష విధించిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ప్రత్యేక వాహన తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని, వారికి నిర్వహించిన బ్రెత్ అనలైజర్ పరీక్షలో అనుమతించిన పరిమితికి మించి ఆల్కహాల్ స్థాయిలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కేసులను విచారించిన జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ (స్పెషల్ మొబైల్ కోర్టు), ఖమ్మం న్యాయమూర్తి బి. నాగలక్ష్మి ధారావత్ సాయికి 15 రోజులు, యనాల అఖిల్ రెడ్డి 7 రోజుల సాధారణ జైలు శిక్ష విధించబడిందని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలు ప్రాణాపాయ ప్రమాదాలకు దారితీస్తాయని, ప్రజలు రహదారి భద్రతా నియమాలను పాటించి, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సూచించారు.




## పోలీస్ ఉద్యోగవిరమణ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం ఉద్యోగవిరమణ పొందిన కానిస్టేబుల్ గోపాలరావు. ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ సుదీర్ఘకాలం పోలీసు శాఖలో సేవలు అందించడం అభినందనీయం. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట.సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా పని చేస్తున్న గోపాలరావు ఉద్యోగవిరమణ పొందినారు. ఈ సందర్భంగా ఉద్యోగవిరణ పొందిన కానిస్టేబుల్ ని వారి కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి కె.నరసింహ ఘనంగా సన్మానించారు, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు డిపార్ట్మెంట్ నందు సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, అభినందనీయం అని వారి సేవలను అభినందించారు, ఈ ఉద్యోవిరమణ అనంతరము వారి కుటుంబ సభ్యుల అందరితో సుఖ సంతోషలతో గడపాలని అని, ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు. రిటైర్మెంట్ అనేది వయస్సుకే కానీ మనసుకు కాదు నచ్చిన పనిలో కృషి చేయాలని అన్నారు.అధికారులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు బంధువులు మాట్లాడుతూ విధులలో అంకితభావంతో, బాధ్యతతో పని చేసేవారనీ, కష్టపడే తత్వం కలవారని, అధికారులకు, క్రిందిస్థాయి సిబ్బందితో కలుపుకుని పోయేవారు అని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎఓ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, వెల్ఫేర్ ఎస్సై సాయిరాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల దగ్గర ఉన్న వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి


మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 30:మాసాయిపేట మండల కేంద్రంలో ఉన్న సొసైటీ గోడౌన్ లను, బొమ్మారం ఐకేపీ కొనుగోలు కేంద్రాలనుతూప్రాన్ ఆర్డీఓ జై చంద్రారెడ్డి, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, తో కలిసి శనివారం సందర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ కొనుగోలు కేంద్రం లో ఉన్న ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి కి సూచించారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట ఆర్ఐ ధన్సింగ్ , పిఎసిఎస్ డైరెక్టర ఊదండపురం నర్సింలు,రైతులు తదితరులు పాల్గొన్నారు





# పెట్రో ధరల పెంపును ఉపసంహరించుకోవాలి






మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధనపు కలెక్టర్ డి.విజయేంద్ర రెడ్డి గారికి సమర్పించిన మెమోరాండం.అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని ఇఫ్టూ షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి)పెర్క సునీత డిమాండ్.అంతర్జాతీయంగా ఆయిల్ ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నెలలో 4 సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడాన్ని మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి) సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి పెర్క సునీత తీవ్రంగా ఖండించారు. మే-25 నుండి 30 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెట్రో ధరల పెంపుపై మరియు అకాల వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా మే-30, 2026, శనివారం రోజు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధనపు కలెక్టర్ పేషీ డి.విజయేందర్ రెడ్డిగారిని కలిసి సమస్యలను వివరించడం జరిగింది. గత 12 సంవత్సరాలుగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రో ధరలు తగ్గించాల్సింది పోయి, యుద్ధం భూచిని చూపి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. రోజురోజుకు ఆకాశాన్ని తాకిన నిత్యవసరాల ధరలతో తల్లడిల్లుతున్న సామాన్య పేద,మధ్యతరగతి ప్రజానీకంపై మరోసారి పెట్రో ధరలు పెంచడానికి సిద్ధపడిన కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు. ప్రజల నడ్డివిరిచే దుర్మార్గమైన రాజకీయ విధానాలు దేశాన్ని, దేశ ప్రజలను బడా కార్పొరేట్ సంస్థల దోపిడీకి తాకట్టుపెట్టడమేనని మండిపడ్డారు. ఒకవైపు నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం, ఆత్మహత్యలకు గురౌతున్న ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా త్యాగాలకు సిద్ధపడాలని ప్రదాని నరేంద్రమోదీ సిగ్గుఎగ్గు లేకుండా ప్రకటించడాన్ని తప్పుపట్టారు. మరోవైపు ప్రజలపై ద్రవ్యోల్బణం బారాన్ని నెట్టి, రూపాయి పతనానికి కారణమైన కేంద్ర ప్రభుత్వం అన్నిరంగాలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని అన్నారు. చిన్న, పెద్ద పరిశ్రమలు మూతపడి కార్మికులు వీధిన పడ్డారని, ఏ.ఐ.తో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భద్రత అగమ్య గోచరంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పె మాటలు, ప్రకటనలు ఆచరణకు నోచుకోవటం లేదని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని కల్లబొల్లి కబుర్లతో నిర్లక్ష్య దోరణిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రో ధరలను ఉపసంహరించి, కమర్షియల్, ఇంటి వంట గ్యాస్ ధరలు పాత ధరలకే సరఫరా చేయాలని, అమెరికా ఒత్తిళ్ళకు తలోగ్గకుండ ఆయిల్ చమురు సంక్షోభ నివారణకు ఇరాన్, రష్యా ల నుండి కొనుగోలు చేయాలని, తడిసిన పొద్దుతిరుగుడు, వడ్లు, మొక్కజొన్నల ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా, కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, పంటలు దెబ్బతిని, అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు తగిన ఎక్స్ గ్రేషియా ప్రకటించి, అన్నివిధాలా ఆదుకోవాలని ఈ సందర్భంగా షేక్ షావలి, పెర్క సునీత డిమాండ్ చేశారు.

# 68 లక్షల మోసం.. బిల్డర్‌పై బాధితురాలి ఆరోపణలు




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం రూరల్ మండలంలోని చిన్న వెంకటగిరి మహాలక్ష్మి టౌన్‌షిప్‌లో ఇల్లు నిర్మిస్తానని నమ్మించి రూ.68 లక్షలు తీసుకుని మోసం చేశాడంటూ బిల్డర్ మొర్రినేకల సత్యనారాయణపై బాధితురాలు కామా కళావతి ఆరోపించారు. శనివారం గట్టయ్య సెంటర్‌లోని ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె తన గోడును వెల్లడించారు.కామా కళావతి మాట్లాడుతూ, ఎదులాపురం 12 వ వార్డు మాజీ కార్పొరేటర్‌గా పరిచయం చేసుకున్న మొర్రినేకల సత్యనారాయణ తమకు ప్లాట్, బోర్‌వెల్, భవన నిర్మాణం పూర్తి చేసి అప్పగిస్తానని హామీ ఇచ్చి రూ.68 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలిపారు. అడ్వాన్స్‌తో పాటు బ్యాంకు రుణం ద్వారా మొత్తం రూ.63 లక్షలు చెల్లించిన అనంతరం గత నవంబర్‌లో గృహప్రవేశం కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అయితే ఇంటికి సంబంధించిన అనేక పనులు పూర్తి కాకపోవడంతో బిల్డర్‌ను పలుమార్లు సంప్రదించినా స్పందించలేదని ఆరోపించారు. ఇంటి బోర్‌వెల్‌లో నీరు రాకపోవడంతో పరిశీలించగా కేవలం 20 అడుగుల లోతులోనే బోర్ వేసిన విషయం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. కనీసం 250 అడుగుల లోతు లేకుండా నీరు వచ్చే అవకాశం లేదని తెలిసినా తమను ఉద్దేశపూర్వకంగా మోసం చేశారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించగా బెదిరింపులకు పాల్పడటమే కాకుండా ప్రాణహాని హెచ్చరికలు చేశాడని వాపోయారు.ఈ విషయమై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డర్ కారణంగా తమకు సుమారు రూ.10 లక్షల మేర అదనపు నష్టం వాటిల్లిందని, నెలకు రూ.50 వేల ఈఎంఐ చెల్లిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బిల్డర్ మొర్రినేకల సత్యనారాయణపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# తంగళ్ళపల్లిఇల్లంతకుంట పి ఎం జి ఎస్ వై రహదారి పనులను పునఃప్రారంభించాలి



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 30 మే :హైదరాబాద్‌లోని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నివాసంలో వెల్జిపూరం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ నాయుని నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, తంగళ్ళపల్లి నుండి ఇల్లంతకుంట వరకు పి ఎం జి ఎస్ వై పథకం కింద రోడ్డు విస్తరణ ఆమోదం పొందినప్పటికీ, వెల్జిపూరం నుండి రహీంఖాన్ పేట వరకు పాత రోడ్డు పూర్తిగా దెబ్బ తినడంతో, మళ్లీ అధికారులు అంచనాలు సవరించి అనుమతుల కోసం తిరిగి పంపారు, కానీ 2022 సంవత్సరం నుండి అనుమతులు రాకపోవడంతో మధ్యలో నిలిచిపోయిన రహదారి పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి, రహదారి పనులు పునఃప్రారంభం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండా వెంకన్న, ఏ ఎం సి డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్, వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గండికోట సురేష్, సీనియర్ నాయకులు చిలువేరు స్వామి రెడ్డి, సోమిరెడ్డి అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.ఉద్యోగ విరమణ పొందిన వారు బి. నాగేశ్వర్ రావు, ఎస్సై , డబ్ల్యూ పి ఎస్.ఎన్ ఉప్పయ్య, ఎ ఎస్సై ఖమ్మం టు టౌన్ ఎమ్ గురునాధం,ఎ ఎస్సై ముదిగొండ.పి ప్రకాష్ రావు, హెచ్ సి మదిర టౌన్‌పి. లక్ష్మణ్ రావు (ఎస్సై కమ్యూనికేషన్)కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య వాహనాలకు ఫ్యూయల్ సెన్సార్ల ఏర్పాట్లు

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా : ఆధునిక సాంకేతికత వినియోగం దిశగా ఒక ముందడుగుగా భావించవచ్చు. అయితే గతంలో పారిశుధ్య వాహనాలకు జీపీఎస్ పరికరాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ఆ వ్యవస్థ అమలు ద్వారా సాధించిన ఫలితాలు, వాహనాల పర్యవేక్షణలో వచ్చిన మెరుగుదల, ప్రజాధనం వినియోగానికి సంబంధించిన వివరాలపై ప్రజల్లో ఆసక్తి ఉంది.ఈ నేపథ్యంలో ఫ్యూయల్ సెన్సార్ల ఏర్పాటు వెనుక ప్రధాన లక్ష్యాలు ఏమిటి? ఇంధన వినియోగంలో పారదర్శకత, వ్యయ నియంత్రణ, వాహనాల నిర్వహణ సామర్థ్య పెంపు, పారిశుధ్య సేవల నాణ్యత మెరుగుదల వంటి అంశాల్లో ఎలాంటి ఫలితాలను ఆశిస్తున్నారు?అదేవిధంగా, గతంలో అమలు చేసిన జీపీఎస్ వ్యవస్థపై నిర్వహించిన సమీక్షల నుంచి పొందిన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఫ్యూయల్ సెన్సార్ల వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా ఎలాంటి పర్యవేక్షణ, నిర్వహణ, జవాబుదారీతన విధానాలను అమలు చేయనున్నారు?ప్రజాధనం సద్వినియోగం కావడం, సాంకేతిక వ్యవస్థలు ఆశించిన లక్ష్యాలను చేరుకోవడం, నగర పారిశుధ్య సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి రావడం కోసం చేపడుతున్న ప్రత్యేక చర్యల వివరాలను వెల్లడించగలరా?



# నిరుపేద గీత కార్మిక కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన నాగపురి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన గుండగోని రాజు ప్రమాదవశాత్తు తాడి చెట్టు పైనుండి పడి మరణించారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుకున్న నాగపురి కిరణ్ కుమార్ గ్రామానికి వెళ్లి,రాజు కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంలో రాజు గౌడ్ కు ఆరు నెలల పసి పాప,నాలుగు సంవత్సరాల.బాబు ఉండడం మరియు వారికి ఎటువంటి ఆస్తులు లేకపోవడం, కనీసం ఉన్న ఇల్లు కూడా దీనస్థితి లో ఉండటం చూసి (10,000 )పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రాజు గౌడ్ సతీమణి పావని కి అందజేశారు.తప్పకుండా భవిష్యత్తులో రాజు గౌడ్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నాగపురి కిరణ్ కుమార్ మాట్లాడుతూ దయ చేసి గీత కార్మిక కుటుంబాలు సేఫ్టీ కిట్లు వాడాలని,చిన్న చిన్న పిల్లలు ఉన్న రాజు కుటుంబాన్ని చూస్తుంటే గుండె తరుక్కు పోతుందని,అందరు సేఫ్టీ కిట్లు వాడి కుటుంబాలను కాపాడుకోవాలని విన్నపం చేశారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలితా–మల్లేశం,వల్లంపట్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల ప్రకాశం,కాంగ్రెస్ వార్డు సభ్యులు నలగొప్పుల రాజుగౌడ్,మల్లిగారి రంజిత్, గుండెగోని స్వాతి – రాకేష్,మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నలగొప్పుల వెంకటయ్య గౌడ్,ఆలేటి లింగం,గుండెగోని రామచంద్రం,పోతిరెడ్డి నర్సింలు, చింతల మల్లారెడ్డి,నలగొప్పుల కృష్ణమూర్తి గౌడ్,గుండెగోని రాజు,ఇప్పల మల్లేశం,ఎండీ రహీమ్ ,గుండెగొని శ్రీశైలం,చెట్టుకురి యుగంధర్,సోషల్ మీడియా వేల్పుల అశోక్,కొత్త దినేష్ ఆలేటి నరేష్,వంగపల్లి సాయితేజ,మరియు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# నేడు సీఐటీయూ యాభై ఆరవ ఆవిర్భావ దినోత్సవం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడి బజార్లో సిఐటియు యాభై ఆరవ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్మికవర్గ ఐక్యతే సీఐటీయూ లక్ష్యం అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభా అన్నారు.ఈ సందర్భంగా సీఐటీయూ జెండాను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు ప్రతి కార్మికుడు ఒక ప్రతిజ్ఞ చేయాల్సిన రోజు అని,కార్మిక వర్గ ఐక్యతను బలోపేతం చేస్తాం.కార్మిక, రైతు,శ్రామిక వర్గాల ఐక్య పోరాటాలను నిర్మిస్తాం అని మత సామరస్యాన్ని కాపాడుతాం అని,ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా,దేశాన్ని నియంతృత్వ,మతోన్మాద,కార్పొరేట్ దోపిడీశక్తుల నుండి రక్షించేందుకు పోరాటం చేస్తామని,సమాజ మార్పు,సామాజిక న్యాయం,సామ్యవాద దిశగా ముందుకు సాగుతాం అని,ఈ ప్రతిజ్ఞ కేవలం మాటల్లో కాకుండా కార్యరూపంలో మారినప్పుడే సీఐటీయూ నిర్దేశించుకున్న లక్ష్యాలు సాకారమవుతాయి అని ఆమె అన్నారు కార్మికుడి చెమటకు గౌరవం,ప్రజాస్వామ్యా నికి రక్షణ,సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పోరాడే శక్తిగా సీఐటీయూ ముందుకు సాగుతోందని, ఇకపై కూడా దేశ శ్రేయస్సు కార్మిక శ్రేయస్సు,ప్రజల శ్రేయస్సు అనే మహోన్నత ఆశయంతో సీఐటీయూ ప్రతి పోరాటంలో అండగా నిలుస్తూనే ఉంటుంది.అని,దేశవ్యాప్త పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్మికులు మరియు సిఐటి నాయకులు రాళ్ళబండి భాస్కర్,బొంగోని భాస్కర్,పోయిన మల్లేశం,తుప్పతి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పంటల మద్దతు ధరలను పెంచే విధంగా సవరించాలి..

**-స్వామినాథన్ సిఫారసుల ప్రకారంగా పంటలకు మద్దతు ధరలు కల్పించాలి.**

**-కేంద్ర ప్రభుత్వం రైతులను మోస పరిచే విధానం మానుకోవాలి..**

**-ఎం ఎస్ పి జీవో కాపీలు దగ్ధం.**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో...**



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ 2026,ఇరవై ఏడు పంటల మద్దతు ధరల జీవోను మోసపూరితంగా రైతులకు ఏమాత్రం మేలు చేసే విధంగా లేకుండా చేసిందని ఈ పంటల మద్దతు ధరలను ప్రస్తుతం పెరిగిన పెట్రోలు,డీజీలు, ఎరువులు,పురుగుమందులు,మానవ శ్రమ కనుగుణంగా సవరించాలనీ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు.రైతులను మోసపరిచే విధంగా నామమాత్రంగా పంటల మద్దతు ధరలను పెంచుతూ విడుదల చేసిన జీవో కాపీలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారంగా సి 2+యాభై శాతం పెట్టుబడి ఖర్చుకు యాభై శాతం అదనంగా కలుపుతూ రైతుల పంటలకు మద్దతు ధర కల్పిస్తామని వాగ్దానం చేసి మూడోసారి అధికారం లోకి వచ్చినప్పటికీ రైతుల పంటలకు మద్దతు ధరలను కల్పించడంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా ప్రవర్తిస్తున్నదని స్వామినాథన్ కమిషన్ సిఫారస్ ప్రకారము పంటలకు అయ్యే పెట్టుబడి ఖర్చుకు యాభై శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయం చేయకుండా రైతులను నష్టపరిచే విధంగా జీవోను విడుదల చేసిందని దీనిని తెలంగాణ రైతు సంఘం,సంయుక్త కిసాన్ మోర్చా లోని రైతు సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయని వెంటనే ఈ జీవోను రైతుల కు లాభం జరిగే విధంగా సవరించాలని వరి ధాన్యం క్వింటాలుకు మూడు వేల రెండు వందల నలభై మూడు రూపాయలు, మొక్కజొన్న క్వింటాలుకు రెండు వేల తొమ్మిది వందల తొంభైఐదు రూపాయలు,పత్తి క్వింటాలుకు పది వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయలు ఉండే విధంగా జీవోను సవరించాలని లేనిపక్షంలో రైతాంగాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి,తుప్పతి రాజు,నంగి మైసయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి నాగపురి కనకయ్య,రైతు సంఘం కార్యకర్తలు బియా సిద్దులు,చెట్టే కిష్టయ్య, బోయిని మల్లేశం,ఎరుకల మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నేడు కే.కే కమిటీతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం నేడు ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ భగ్ లో కే.కే కమిటీతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం జరుగుతున్నదని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి అందే అశోక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చి హామీలను అమలుపరిచే విధంగా కే.కే. (కేశవరావు) కమిటీ దృష్టికి తీసుకుపోవాలని కోరారు.ప్రతి ఉద్యమకారుడికి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు.హామీల అమలు అయ్యేంతవరకు,పోరాటం చేయవలసిన బాధ్యత ఉద్యమకారులందరిపై ఉందని అన్నారు.నేటి కే.కే .కమిటీతో ఆదివారం హైదరాబాద్ బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు బొంగు సురేందర్ రెడ్డి,మండల కమిటీ ఉపాధ్యక్షుడు ఎండి.జహీరుద్దీన్,సహాయ కార్యదర్శి బండోజు భాస్కర్, అరుట్ల బాల నరసయ్య,1969 తెలంగాణ ఉద్యమకారులు అంబటి నర్సయ్య,ఆడేపు వెంకయ్య,ఉపేందర్ రావు,ఆడెపు సంతోష్, దామోదర్,తేరాల రాజు,ప్రసాద్,వైకుంఠం,తదితరులు పాల్గొన్నారు.

# చేతికి అందేలా వేలాడుతున్న విద్యుత్ తీగలు పట్టించుకోని విద్యుత్ అధికారులు

మనప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామంలోని బండారి అంజయ్య అనే రైతు వ్యవసాయ బావి దగ్గర చేతికందేలా విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదానికి నిలయంగా మారాయని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ట్రాక్టర్లు దున్నడానికి,వరి చేను కోయడానికి యంత్రాలు రాక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు.మధ్యలో రెండు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గత ఆరు నెలల నుండి జేఎల్ఎం, లైన్ మెన్, ఏఈ, ఏడీఈ లకు, మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.బావుల వద్దకు వెళ్లే రైతులు, కూలీలు,మేత మేసే పశువులు విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోయే ప్రమాదం పొంచి ఉందని అన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలో స్తంభాలు వేసి ప్రమాదం నుండి కాపాడాలని వేడుకున్నాడు.



# కొనుగోలు కేంద్రం వద్ద రైతు ఆత్మహత్యాయత్నం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 30:ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ మనస్తాపానికి గురైన ఓ రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చేగుంట మండలంలోని మక్కరాజుపేట , (సాల్కొని చెరువు తండా) గ్రామానికి చెందిన లంబాడి బిక్షపతి (52) రైతు సొసైటీ కొనుగోలు కేంద్రం వద్ద శుక్రవారం ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. దీనిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, ఆయనను చికిత్స నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రైతుకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.



## పదవీ విరమణ పొందిన ఆలయ ఉద్యోగులకు ఆత్మీయ అభినందనలు



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందుతున్న స్థానాచార్యులు శ్రీ పడిగన్న బాలమణిమల్లయ్,మరియు సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రమాదేవిసుదర్శన్ గౌడ్ కు ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు.కొమురవెల్లిలోని శ్రీ మల్లికార్జున గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,ఆలయ అధికారులు,సిబ్బంది,భక్తులు మరియు అభిమానులు పాల్గొని పదవీ విరమణ పొందుతున్న అధికారులను ఘనంగా సన్మానించారు.వారి ఉద్యోగ జీవితంలో దేవస్థాన అభివృద్ధికి,భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో చేసిన కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా లింగ బలిజ సమాజం అధ్యక్షులుమరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ,తమ విధులను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వహించి ఆలయానికి మంచి పేరు తీసుకువచ్చిన వీరి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని,సమాజ సేవకు కాదని పేర్కొంటూ,రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మార్గదర్శకులుగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ రాజలింగం,దేవాలయ మాజీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి,దేవాలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్,ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్,పాల్గొని పదవీ విరమణ పొందుతున్న అధికారులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ,పదవీ విరమణ పొందిన శ్రీ పడిగన్న బాలమణిమల్లయ్,మరియు శ్రీమతి రమాదేవిసుదర్శన్ గౌడ్,శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది,అభిమానులు,బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పెరుగన్నం మజ్జిగ పంపిణీ



నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధిదినపత్రిక )ఈరోజు వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్బుచలివేంద్రం వద్ద కీర్తిశేషులుపోలిశెట్టి సోమయ్య ధర్మపత్నం నాగమ్మ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం పోలిశెట్టి వెంకటేశ్వర్లు ధర్మపత్ని రేణుక వారి కుమారులు వంశీ అజయ్ దాతలుగా ఈరోజు పెరుగన్నంమరియు మజ్జిగ మంచినీరు దాతలుగా ఉండి పంపిణీ చేయనైనది.ఇట్టి కార్యక్రమానికి వాసవి క్లబ్ అధ్యక్షులు నీలా రామ్మూర్తి మరియు సెక్రటరీ చెరుకు రాము మరియు ట్రెజరర్ చారగుండ్ల వెంకటేశ్వర్లు మాజీ డిస్టిక్ చైర్పర్సన్ కంది బండ శ్రీనివాసరావు మరియొక మాజీ చైర్పర్సన్ రాచకొండ శ్రీనివాసరావు మరియు కొత్త లక్ష్మణ్ వనిత మాజీ డిస్టిక్ చైర్పర్సన్ వీరవెల్లి శ్రీలత క్లబసభ్యులు జూలూరు అశోక్, శ్రీనివాస్ గుంటూరు శ్రీనివాస్ తడకమళ్ళ పరమేశం గజ్జల కోటేశ్వరరావు రేపల మహంతి రేపాల సుప్రతిక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కుల దుహంకరణ సమాజానికి సవాళ్లు డిప్యూటీ ఎమ్మార్వో రమేష్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 30:చేగుంట మండలంలోని చందాయిపేట్ గ్రామంలో, శనివారం నాడు చేగుంట తహసిల్దార్ శివప్రసాద్, సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా , ఆధ్వర్యంలో గ్రామంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు, డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ, ఎస్సీ కులస్తులను కులం పేరుతో దూషించిన, గుడిలో రాకుండా అడ్డుపడిన, వారి పైన, ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేస్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు, గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు నగదు., విదేశీ చదువుల. కొరకు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది, అన్నారు, ఈ కార్యక్రమం లో చేగుంట, ఆర్ఐ సుజాత , , ఉపసర్పంచ్ నాగేష్ గుప్తా ,, గ్రామ సెక్రెటరీ కృష్ణ , గ్రామ రెవిన్యూ ఆఫీసర్, రత్న కుమారి, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,వార్డ్ సభ్యులు మధు, మహేష్,ఫీల్డ్ అసిస్టెంట్ బుడ్డ ప్రదీప్,మహిళలు,గ్రామ ప్రజలు స్వామి గౌడ్, సిద్దిరాములు, బాబు, నర్సిములు,తదితరులు పాల్గొన్నారు,

## ఎండాకాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై కళా ప్రదర్శనలు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:తెలంగాణ సాంస్కృతిక సారధి గజ్వేల్ బృందం ఆధ్వర్యంలో శనివారం రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు అవగాహన కళ ప్రదర్శనలు ఖమ్మం పల్లి గ్రామంలో నిర్వహించారు. గ్రామ శివారులో ఉపాధి హామీ పనుల వద్ద ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ద్వారా కళాకారులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎండాకాలంలో వడ దెబ్బ తగులకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలతో పాటు, గంజాయి నియంత్రణ, యువత డ్రగ్స్ కు, రోడ్డు భద్రత నియమాలు తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళా ప్రదర్శనలో గ్రామ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ తోల్ల నరసింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ సునీత, పాలకవర్గం సభ్యులు బాల్ నర్సు, కొత్తం మల్లయ్య, అందే యాదయ్య, శ్రీకాంత్, కారోబార్, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొని కళాకారుల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు శ్యామ్ సుందర్, కనకయ్య, హరి ప్రసాద్, బిక్షపతి, రత్నం, శ్రీనివాస్, సిద్ధులు, శైలజ తమ ఆటపాటలతో ప్రజలకు చైతన్యాన్ని నింపారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి




నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధి దినపత్రిక )కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నేర్పిస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన మరియు ధర్నా. నేరేడుచర్ల మండలం నేరేడ్చర్ల సెంటర్లో ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరల తగ్గింపు , కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా నాయకులు వాసపల్లయ్య ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఇ ట్టి కార్యక్రమంలో పిఓడబ్లు జిల్లా నాయకురాలు చందన బోయినలక్ష్మి, పావని,పి వై ఎల్ జిల్లా కార్యదర్శివాస కరుణాకర్, టి యు సి ఐ జిల్లా నాయకులు షేక్ రజాక్, విజయ్, సైదులు, సయ్యద్, జాని బేగం మరియమ్మ అలివేలు పుల్లమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సిఐటియు 56 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మన ప్రజాప్రతినిధి కొండపాక మండల్ :సిఐటియు ఆధ్వర్యంలో 56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల బాల నర్సయ్య మాట్లాడుతూ...1970 సిఐటియు సంఘం ఏర్పడింది అని, మే 30న అవివర్భవించిందని సిఐటియు 56వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కొండపాక మండల సమీకృత కార్యాలయ వద్ద మరియు వెలికట్ట, మర్పడగా, ధమక్కపల్లి తో పాటు వివిధ గ్రామాలలో సిఐటియు జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. సిఐటియు ఏర్పడి 56 సంవత్సరాలు పూర్తి అయిందని నేటి వరకు కార్మికుల హక్కులకై నిరంతరం పోరాటం చేసిన సంఘం సిఐటి అని తెలిపారు. అనేక పోరాటాలు నిర్వహించి కార్మికులకు అండగా నిలబడుతుందన్నారు. కులం, మత, జాతి, పర బేధాలు లేకుండా అందరినీ ఒకే విధంగా సిఐటియు దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో విస్తరించి నేడు దేశంలోని అతిపెద్ద కార్మిక సంఘం గా ఉందన్నారు. పోరాటం అనే నినాదంతో కార్మికులకు శ్రమ దోపిడి నుంచి విముక్తి చేసేందుకు ఏర్పడిందని గుర్తు చేశారు. భవన నిర్మాణ కార్మికులు, పంచాయతీ కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తో0దన్నారు. భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం కార్మిక చట్టాల కోసం నాలుగు లేబర్ కోడిలా రద్దు కోసం కార్మికుల ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అమాలి కార్మికులు, తదితర రంగాల కార్మికులు బర్మా కొమురయ్య, భక్తి ఎల్లయ్య, ఆకారం రవి, దున్న మణెమ్మ, దున్న యాదగిరి, అమ్ముల సత్తయ్య, జంగటి యాదగిరి, జలిగామా ప్రభాకర్, తప్పుడు సంతోష్, పల్లె శ్రీనివాస్, మల్లేశం, నరసవ్వ, కనకయ్య, రజిత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు నిప్పు..ఊపిరాడక రైతు మృతి




మన ప్రజాప్రతినిధి అక్బర్ పేట్ భూంపల్లి మండల్.దుబ్బాక నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా:వరి కోయ్యలకు నిప్పు పెట్టిన రైతు ఊపిరాడక మృతి చెందిన ఘటన సిద్దిపేట జిల్లా అక్బర్ పేట, భూంపల్లి మండల పరిధిలో ఎనగుర్తి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థుల వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన కొప్పుల ఎల్లయ్య (64సంవత్సరాలు ) తన వ్యవసాయ పొలంలోని వరి కొయ్యలకు నిప్పు పెట్టాడు. ఎగసి పడ్డ మంటలు, దట్టమైన పొగ ఆవరించడంతో ఊపిరాడక ఎల్లయ్య అక్కడికక్కడే మరణించాడు. మృతుడి ఎల్లయ్య కూతురు రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అక్బర్ పేట్ భూంపల్లి మండల్ ఎస్ ఐ హరీష్ గౌడ్ తెలిపారు.

# సామ్ ట్రస్ట్ చరిటీ వెల్ఫేర్ తరుపున జూన్ 8, 2026 నుండి, అంతర్జాతీయ యోగా గురువుల సేవలతో కూడిన 21 రోజుల ఆన్‌లైన్ "ఉచిత యోగా" తరగతులు ప్రారంభించబడును




సదాశివపేట టౌన్ రిపోర్టర్ మే 30 ( మన ప్రజాప్రతినిధి ):సదాశివపేటలో 'సామ్ ట్రస్ట్ చరిటీ వెల్ఫేర్ (సామ్ ట్రస్ట్ చారిటీ మరియు వెల్ఫేర్) ఆధ్వర్యంలో వేసవి శిబిరంఅల్హందులిల్లాహ్, సదాశివపేట ప్రధాన కార్యాలయంలో 'సామ్ ట్రస్ట్ చరిటీ వెల్ఫేర్ సంస్థ బాలికల కోసం వేసవి శిక్షణా తరగతులను నిర్వహించింది; ఇందులో వందలాది మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో, మెహందీ డిజైన్లతో పాటుబ్యూటీషియన్ నైపుణ్యాలు, మేకప్ మరియు హెయిర్ స్టైలింగ్, దుపట్టా కట్టుకునే విధానాలపై శిక్షణ అందించబడింది; అంతేకాకుండా, జూమ్ యాప్ ద్వారా పిల్లల ఆరోగ్యం మరియు పోషణకు సంబంధించిన ఒక ప్రత్యేక ప్రత్యక్ష వెబినార్ కూడా ప్రదర్శించబడింది.జూన్ 8, 2026 నుండి, అంతర్జాతీయ యోగా గురువుల సేవలతో కూడిన 21 రోజుల ఆన్‌లైన్ "ఉచిత యోగా" తరగతులు ప్రారంభించబడును. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, 'సామ్ ట్రస్ట్ చరిటీ వెల్ఫేర్ అధ్యక్షులు షేక్ అంజుమ్, ఆ ట్రస్ట్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వారికి వివరించారు. ఎవరికైనా సహాయం అవసరమైతే వారు ట్రస్ట్‌ను సంప్రదించాలని ఆమె అన్నారు; ఇన్షా అల్లాహ్, ప్రతి ఒక్కరికీ సహాయం చేయడానికి సాధ్యమైనంత కృషి చేయబడుతుంది.సంప్రదించండి: 88976 91814

# రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు చర్యలు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నాయని రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ అన్నారు. పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్ లో డీజీపీ మాట్లాడుతూ...మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణను ఛాలెంజ్ తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాలను వినియోగం కట్టడి చేయకుంటే యువత భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, వాటి నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సాధారణ దొంగతనం కేసుల కంటే సైబర్ నేరాలు చాలా వేగంగా పెరుగుతున్నాయని,. సమాజంలో మారుతున్న సాంకేతికతను వాడుకుంటూ సైబర్ నేరగాళ్ళు వేల కోట్లు దోచుకుంటున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్ని ప్రజలను చైతన్యం పరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రాణ నష్టాన్ని తగ్గించడానికి రహదారి భద్రతను మెరుగుపరచడానికి, వాహనాల రాకపోకలను సులభతరం చేయడానికి ట్రాఫిక్ మేనేజ్ మెంట్ ఖచ్చితమైన అమలు చేయాలన్నారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ లైంగిక వేధింపులు, గృహహింస, సైబర్ నేరాలు వంటి సమస్యలను అరికట్టడానికి షీ టీమ్స్ భరోసా కేంద్రాలు వంటి ప్రత్యేక విభాగాలు నిరంతరం పనిచేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ ద్వారా రాత్రి వేళల్లో గస్తీ, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, విస్తృత వాహన తనిఖీలు చేపట్టాలన్నారు.సమాజంలో శాంతిభద్రతలను కాపాడే పోలీసు వ్యవస్థకు పారదర్శకత అనేది అత్యంత ప్రాముఖ్యమైనదని, ఇది వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందిస్తుందన్నారు.నేర రహిత సమాజం, కఠినమైన చట్టాల అమలు కోసం పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరమని అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పలు అంశాలపై వివరించారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా సర్పంచ్ మద్దెల వనజ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 30:గొడుగుపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ మద్దెల వనజ అన్నారు, గ్రామంలో డ్రైనేజీ పనులను, పాలకవర్గ సభ్యులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామనికి జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారం తో, దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారం తో గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేయించి,గ్రామాన్ని జిల్లా లోన్ ఆదర్శవంత గ్రామం గా తీర్చిదిద్దానని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, వార్డు సభ్యులు మద్దెల భాగ్యలక్ష్మి మల్లేశ్, దుర్గని నర్సింలు, దూదెడ లక్ష్మి,సట్టా లింగం, నల్ల నరేష్, గ్రామస్తులు శాల సత్తయ్య, బాలశేఖర్ రెడ్డి, నల్ల మల్లేశ్, దుర్గని జీవయ్య, ఫిల్డ్ అసిస్టెంట్ దుర్గని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ అరెస్టు కక్షసాధింపు రాజకీయాలే


-ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమే కాంగ్రెస్ లక్ష్యం
-సింగరేణి అవినీతిని ప్రశ్నించినందుకే సుమన్‌పై కేసులు
-ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం
-కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు ఒక న్యాయం..బీఆర్ఎస్ నేతలకు మరో న్యాయమా?
-బాల్క సుమన్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి
-జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమ న్ అరెస్టును జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,తీవ్రం గా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్షసాధింపు రాజకీయా లకు పాల్పడుతూ,ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమే లక్ష్యంగా అక్రమ కేసులు నమోదు చేస్తోందని శనివారం ఒక ప్రకటనలో ఆయన మండిపడ్డారు.సింగరేణిలో జరుగుతున్న వందల కోట్ల రూపాయల అవినీతి, కార్మికు లకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ప్రశ్నించినందుకే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వివేక్ వెంకటస్వామి కలిసి బాల్క సుమన్ ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు.సింగరేణి కార్మికుల్లో ఆత్మవిశ్వాసం నింపే ఉద్దేశంతో సుమన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు కావాలనే వక్రీకరించి, నాన్ బెయిల బుల్ కేసులు నమోదు చేయించారని విమర్శించారు.కేవలం వ్యాఖ్యల ఆధారంగా ఆస్తుల ధ్వంసం కేసులు నమోదు చేయడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు మంత్రులు,ఎమ్మె ల్యేలు, నాయకులు బహిరంగంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.ప్రతిపక్ష నేతలపై మాత్రమే కేసులు పెట్టడం ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నాయకులను అక్రమంగా జైలుకు పంపించే ప్రయత్నం చేస్తోందని,ప్రజా స్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే బాల్క సుమన్‌పై నమోదు చేసిన కేసులను ఉపసం హరించుకొని,ఆయనను తక్షణమే విడుదల చేయాలని డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు.మజిగ, టవల్ పంపిణీ చేసిన సర్పంచ్ దుబ్బాసి లక్ష్మి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 30:దౌల్తబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు, ఒక టవల్, మజిగ,బిస్కెట్ ప్యాకెట్ లను పంపిణీ చేసిన సర్పంచ్ దుబ్బాసి లక్ష్మి, దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దేల స్వామి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలకు వేడి నుండి కాపాడటానికి, కాటన్ టవల్ పనిచేస్తాయని, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొడ్డి ఆంజనేయులు నాయకులు దుబ్బాసి భాస్కర్ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర డిజిపి వీడియో కాన్ఫిరెన్స్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నుండి హాజరైన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహణలో నిష్పక్షపాతంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ ఐపిఎస్ సూచించారు. రాష్ట్ర స్థాయిలో పోలీసు అధికారులు, పోలీస్ కమీషనర్స్, జిల్లా ఎస్పీలు, క్షేత్ర స్థాయి అధికారులతో రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ ఐపిఎస్ శనివారం రోజు వీడియో కాన్సిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులతో, ఉద్యోగ నిర్వహణ, బాధితులతో స్పందించాల్సిన తీరు, దర్యాప్తులో పాటించాల్సిన ప్రణాళిక, విధులు నిర్వహణకు సిబ్బంది పాటించాల్సిన తీరు పై డిజిపి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో సిబ్బంది విధులు నిర్వహణ, గస్తీ నిర్వహణ, పిర్యాదులు నిర్వహణ, 100 కాల్స్ పై స్పందన, బాధితుల ఇంటి నుండి కేసుల నమోదు కార్యక్రమం అంశాల గురించి జిల్లా పోలీసు అవలంభిస్తున్న విదివిధానాల గురించి వివరించారు.